క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



మాట్లాడుతున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్

ప్రొద్దుటూరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద పరిస్థితులను కల్పించి బీజేపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నాయకులు చెబుతున్నారన్నారు. బీజేపీకి ఓటు వేస్తే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కులమతాలు, పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఇంత మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగన్న, జిల్లా అధ్యక్షుడు లాజర్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండు.. అభివృద్ధి చూడు



నిర్మాణంలో ఉన్న నూతన బస్టాండ్



షాపింగ్ గదుల ఏర్పాటు

- సకల సౌకర్యాలతో నూతన బస్టాండ్
- రూ.4.5 కోట్లతో నిర్మాణం
- 50 శాతం పూర్తయిన పనులు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరులో సకల సౌకర్యాలతో నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. బస్టాండ్ నిర్మాణం అంతా పూర్తి కాగా.. పెయింట్, చప్పట, విద్యుత్ సరఫరా లాంటి పనులు మాత్రమే చేయాల్సి ఉంది. ఇంత కాలం తర్వాత ప్రొద్దుటూరు ప్రాంత ప్రజలకు నూతన బస్టాండ్ నిర్మాణం అవుతుండటంతో ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

40 ఏళ్ల క్రితం డిపో ఏర్పాటు

1983లో ప్రొద్దుటూరులో ఆర్టీసీ డిపోతోపాటు బస్టాండ్ నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు అదనపు నిర్మాణాలు ఏవీ జరగలేదు. దాదాపు 40 ఏళ్ల క్రితం 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఆ బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా ఉండేది. పైకప్పు నుంచి అప్పుడప్పుడు పెచ్చులూడి పడుతుండటంతో గతంలో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి సరిగా లేదు. ప్రొద్దుటూరు నుంచి నిత్యం మన రాష్ట్రంతోపాటు పక్క రాష్ట్రాల్లోని నగరాలకు బస్సుల రాకపోకలు జరుగుతున్నాయి. అయితే కనీస సౌకర్యాలు బస్టాండ్‌లో లేవు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రస్తుతం ఉన్న బస్టాండ్

ఈ ఏడాది చివరికల్లా పూర్తి

ప్రస్తుతం ఉన్న బస్టాండ్ పక్కనే నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీనికి ఏడాది క్రితం భూమి పూజ చేశారు. 11 షాపింగ్ గదులతోపాటు క్యాంటిన్ నిర్మిస్తున్నారు. ఈ ఏడాది చివరికల్లా పనులు పూర్తి చేసుకుని బస్టాండ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది.

వేసవి శిక్షణ సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంఈఓ-2 శోభారాణి

ప్రొద్దుటూరు : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-2 శోభారాణి తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలోని శ్రీపుట్టపర్తి నారాయణాచార్య ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఎండలో తిరిగి ఆరోగ్యం పాడు చేసుకోకుండా, ఫోన్లు, టీవీలు చూస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాల్లో వివిధ అంశాలలో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డీకే చదవులబాబు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌సీపీఈ కాలేజీ గ్రంథాలయ అధికారి గంగాధర్, స్పోకెన్ ఇంగ్లిషు మాస్టర్ శ్రీకాంత్, రిటైర్డు ఉపాధ్యాయుడు చాడా మునిరెడ్డి, గ్రంథాలయ అధికారిణి తిరుపతమ్మ, నాగలక్ష్మిదేవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

యువత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం



వేదికపై యువతతో రాచమల్లు రాఘవేంద్రారెడ్డి



యూత్ మీట్‌లో పాల్గొన్న యువకులు

ప్రొద్దుటూరు : నియోజకవర్గంలో యువత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి తెలిపారు. స్థానిక శేగిరెడ్డి కాటిరెడ్డి కల్యాణ మండపంలో మంగళవారం యూత్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన సదుపాయాలను చాలా వరకు కల్పించామన్నారు. మరో మారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతోపాటు యువత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. యువత కోసం ఫన్‌జోన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ప్లే గ్రౌండ్ నిర్మిస్తామని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న డబ్బును ప్రజలు తిరిగి ఖర్చు పెడుతుండటంతో ఆర్థికాభివృద్ధి జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పరిశీలించాలని కోరారు. చేనేతల కోసం మ్యూజియం ఏర్పాటు చేయడంతోపాటు చీరెల తయారీపై శిక్షణ, అమ్మకాలు జరిగేలా చేస్తామని తెలిపారు. మరో మారు ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డికి అవకాశం కల్పిస్తే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగులారపు జయసింహా, పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యారు.

19వ వార్డులో ప్రచారం

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. జగనన్న సుపరిపాలన రావాలంటే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తెలిపారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అబ్దుల్లా, ఫిట్టర్ రఫిక్, చాను, అమీర్ హంజా పాల్గొన్నారు.

సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి



కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



ఎర్రగుంట్ల : ప్రచారంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

కొండాపురం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంకయ్యకాలువ, పాలురు, పొట్టిపాడు, చిన్నపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవగుడి ఆదినారాయణరెడ్డికి వైఎస్ కుటుంబం రాజకీయ భిక్ష పెడితే.. ఆయన వారిపైనే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడన్నారు. కావున ఆదినారాయణరెడ్డికి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతరాజారెడ్డి, కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటెద్దు రఘునాథరెడ్డి, చింత నవజ్యోత్‌రెడ్డి, చింత సాయిరెడ్డి, రాము, నీలకంఠ, శివ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి నేతలవి కుటిల రాజకీయాలు

ఎర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసి, ఎన్నికల్లో జనం ముందుకు వెళ్తుంటే.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలు కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిప్పలూరు, టీ సుంకేసుల గ్రామాల్లో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, రెండు గ్రామాల నాయకులు సహదేవ రెడ్డి, మహానందీరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఎర్రగుంట్ల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి కోరారు. మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లె, వలసపల్లె గ్రామాలలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తమ్మిశెట్టి బాలయ్య, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ వరలక్ష్మితోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ముద్దనూరు : ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కోరారు. మండలంలోని మంగపట్నం గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు,



మైలవరంలో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

వెంకటేష్, నాయుడు, బయపురెడ్డి, నాగేంద్ర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన జగనన్నను మరువద్దు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : పేద ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరువకుండా మరోసారి ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలని మైలవరం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. మైలవరం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ఎర్రగుంట్ల : మండల పరిధి మాలెపాడు గ్రామంలోని ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను మంగళవారం ఎంపీడీఓ జాషువాకు వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డిలను గెలిపించడానికి స్టార్ క్యాంపెయినర్లుగా చేస్తామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మాజీ ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్

ముద్దనూరు : మండలంలోని చింతకుంట గ్రామంలో మంగళవారం 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన గురుస్వామి, గురు ఈశ్వర్, జోగి శ్రీను, గురుమూర్తి తదితరులు పార్టీలో చేరారు. వారికి ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వినూత్న ప్రచారం



ఎద్దుల బండిపై ప్రచారం చేస్తున్న పుల్లారెడ్డి

ముద్దనూరు : నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూచుపల్లె పుల్లారెడ్డి మంగళవారం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ముద్దనూరుకు చెందిన విశ్రాంత తెలుగు అధ్యాపకుడైన పుల్లారెడ్డి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో వున్నారు. ఆయన స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి పాతబస్టాండు కూడలి వరకు ఎద్దుల బండిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతబస్టాండు వద్ద మాట్లాడారు. ప్రజలు ఆలోచించాలని, తనకు కేటాయించిన బకెట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు



రాజుపాళెం : టంగుటూరులో రోడ్ షోలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



రాజుపాళెం : కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజుపాళెం : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అమలు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కావున నమ్మవద్దని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయని విషయం గుర్తింది కదా అన్నారు. మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆయన మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. కావున జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. అనంతరం పొట్టిపాడులో రామాలయం, చర్చిలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యువ నాయకుడు ముడియం గౌతమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు దస్తగిరి, సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రఘునాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, బాబు రెడ్డి, సుభాన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులందరూ సహకరించండి

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి వ్యాపార వర్గాలన్నీ సహకరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. స్థానిక శ్రీపట్టాభిరామ మండలి కాంప్లెక్స్‌లో ఆయన ప్రతి దుకాణానికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని తెలిపారు. ప్రచారంలో మండి కాంప్లెక్స్ వ్యాపారులతోపాటు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కొత్తపల్లె మాజీ సర్పంచ్ గురుస్వామి, వార్డు మెంబర్ తిరుపాల్‌రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

రాజుపాళెం : ఈనెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని చిన్నశెట్టిపల్లె గ్రామంలో మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్లలో వలంటీర్ల ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నె దిలీప్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీడీపీ నాయకుల రాద్ధాంతం తగదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

ఖాజీపేట : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములు ఎవరి భూములు వారికి కాకుండా పోతాయని టీడీపీ నాయకులు రాద్ధాంతం చయడం దారుణమని ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి విమర్శించారు. దుంపలగట్టులో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. ప్రధాని మోదీకి చెప్పి చట్టాన్ని రద్దు చేయించే ధైర్యం టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు పేదలకు అందకుండా టీడీపీ నాయకులు ఫిర్యాదు చేస్తున్నారని, అందువల్ల సంక్షేమ పథకాల అమలు ఆగిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు రెడ్యం నాగేశ్వర్‌రెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు, చింతకుంట బాషా, బండి వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



అభయాంజనేయస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గోపవరం : మండలంలోని రాచాయపేటలో కొలువైన శ్రీఅభయాంజనేయస్వామి 16వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, హోమం నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం అభయాంజనేయస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, చెక్కభజన భక్తులను ఆకట్టుకుంది. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని వసతులు కల్పించడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వలంటీర్ల రాజీనామా

ఎర్రగుంట్ల : మండల పరిధి మాలెపాడు గ్రామంలోని ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ రాజీనామా పత్రాలను మంగళవారం ఎంపీడీఓ జాషువాకు వారు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డిలను గెలిపించడానికి స్టార్ క్యాంపెయినర్లుగా చేస్తామని చెప్పారు.

పోరుమామిళ్ల.. వికసించిన సిరిమల్లె

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- పట్టణాలు, పల్లెలు సుభిక్షం
- ఎత్తిపోతల పథకాలతో తాగు, సాగు నీరు
- రూ. వందల కోట్లతో మండలం అభివృద్ధి



50 పడకల సామాజిక ఆరోగ్యకేంద్రం



ప్రాంతీయ పశువైద్యశాల

పోరుమామిళ్ల : పట్టణాలు, గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయి. ఎత్తిపోతల పథకాల ద్వారా తాగు, సాగు నీటి ఇక్కట్లు తీరాయి. అన్నదాత కంట కన్నీరు ఆగింది. పల్లెలకు భరోసా దొరికింది. ఉపాధి అవకాశాలు గ్రామాల్లోనే మెరుగుపడడంతో వలసలు ఆగాయి. రైతన్నను దన్నుగా ఆర్బీకే సెంటర్లు నిలిచాయి. భావితరాలు బంగారు భవితే లక్ష్యంగా విద్యాలయాలు కొత్తగా రూపుదిద్దుకున్నాయి. అభివృద్ధి పనుల కోసం వందల కోట్లు వెచ్చించారు. ప్రతి ఇంట సంక్షేమం విరబూసింది. విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు నిలబడ్డాయి.

ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రి

పోరుమామిళ్ల ప్రభుత్వ ఆస్పత్రి గతంలో వసతులు అంతంత మాత్రమే. 8 మంది వైద్యులుండాల్సి ఉండగా వీరిలో సగభాగం మాత్రమే విధులకు హాజరయ్యేవారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.25 కోట్లతో ఆధునాతన భవనాన్ని నిర్మించారు. 30 పడకల ఆస్పత్రి స్థాయి పెంచి 50 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దారు. దీంతో నాలుగు మండలాల ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఫిజియోథెరపీ, డెంటల్, గైనకాలజిస్టులతో పాటు చిన్న పిల్లల వైద్యులు అందుబాటులో ఉంటున్నారు.

మండల కాంప్లెక్స్‌లో డిజిటల్ లైబ్రరీ

మండల కాంప్లెక్స్‌లో డిజిటల్ లైబ్రరీ స్వయం ఉపాధి మహిళా గ్రూపు ద్వారా రూ.16 లక్షలతో నిర్మించారు. విద్యార్థులు, నిరుద్యోగులకు లైబ్రరీ ఉపయోగపడుతోంది. ఎవరికి కావాల్సిన సమాచారం వారికి డిజిటల్ లైబ్రరీలో దొరుకుతోంది. వివిధ అంశాలకు సంబంధించి సమాచారం అక్కడ లభిస్తుంది.

అందుబాటులో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు

ఈ ఐదేళ్లలో వైద్యరంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. సచివాలయాల పరిధిలోనే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేశారు. పోరుమామిళ్ల మండలానికి 17 హెల్త్ క్లినిక్స్ మంజూరు చేయగా.. అన్నీ ప్రారంభమయ్యాయి. ఒక్కో హెల్త్ క్లినిక్ భవనానికి రూ.20.80 లక్షలు మంజూరయింది. అలాగే మండలంలో 19 రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. ఒక్కో ఆర్బీకే రూ. 21.80 లక్షలతో నిర్మించారు. 19 సచివాలయాలు నిర్మించారు. ఒక్కో సచివాలయానికి రూ. 40 నుంచి రూ.43.60 లక్షలు ఖర్చు చేశారు. ప్రతి పంచాయతీలో ఇవన్నీ అద్భుతంగా కనిపిస్తున్నాయి.

తగ్గిపోయిన విద్యుత్ అంతరాయాలు

గత ప్రభుత్వ హయాంలో రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందక పంటలు ఎండిపోయిన సందర్భాలు అనేకం. కరెంట్ కోసం రైతులు అగచాట్లు పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సబ్‌స్టేషన్ల సంఖ్య పెరగడంతో సమస్యకు పరిష్కారం లభించింది. సిద్దవరం, రామాయపల్లెల్లో కొత్తగా రూ.4 కోట్లతో సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మెరుగైన విద్యుత్ సరఫరా అవుతోంది. రైతులకు పగటిపూటే విద్యుత్ ఇస్తున్నారు. కోతలు తగ్గిపోయాయి. ఆర్‌డీయస్‌యస్ సిస్టం అమలు చేస్తుండటంతో ఓల్టేజీ పెరిగింది. పట్టణంలో కొత్తగా 6 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు పల్లెలకు కొత్త లైన్లు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

పోరుమామిళ్ల పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. పట్టణం విస్తరిండంతో ట్రాఫిక్ కూడా పెరిగింది. దశాబ్దాలు గడుస్తున్నా రోడ్లకు మోక్షం లభించలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల విస్తరణకు రూ.25 కోట్లు మంజూరు చేశారు. డివైడర్ ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తి అయితే అంతరాయం లేకుండా ప్రయాణం సాఫీగా సాగనుంది

నూతన ప్రాంతీయ పశువైద్యశాల భవనం

పోరుమామిళ్లలో రూ.80 లక్షలతో ప్రాంతీయ పశువైద్యశాలను నిర్మించారు. ఆధునిక సౌకర్యాలతో పాటు రూ.40 లక్షల విలువ చేసే అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.



రామాయపల్లెలో 11కేవీ సబ్‌స్టేషన్



మండల కాంప్లెక్స్ ఆవరణలో డిజిటల్ లైబ్రరీ



వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం



పోరుమామిళ్ల తహసీల్దారు కార్యాలయం

ఘనంగా అల్లూరి వర్ధంతి

కడప ఎడ్యుకేషన్: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పీడీ ఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో కడపలోని పీడీఎస్‌యూ రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, సాయిసందీప్, రాహుల్, అల్లా, బాష, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు



విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న రిటైర్డు ఫారెస్ట్ కన్జర్వేటర్ బాదుషా

కడప సెవెన్‌రోడ్స్ : విద్యతోనే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని రిటైర్డు ఫారెస్ట్ కన్జర్వేటర్ బాదుషా పేర్కొన్నారు. మంగళవారం కడప నగరం ఎర్రముక్కపల్లిలోని దూదేకుల భవన్‌లో పది, ఇంటర్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక, సన్మాన కార్యక్రమానికి బాదుషా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం 28 మంది ఉత్తమ ప్రతిభావంతులకు రూ.1000 చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేశారు. తర్వాత ఆయిల్‌మిల్ ఓబులేసు, ఉపాధ్యాయులు అజ్మతుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువే లోకంగా ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రోత్సాహకాల్ని పెంచుతామన్నారు. అనంతరం రిటైర్డ్ ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇటువంటి ప్రోత్సాహకాల్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయండి



అట్లూరు : బ్యాలెట్ నమూనాతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలమునిరెడ్డి, నాయకులు



పోరుమామిళ్ల: ప్రచారం చేస్తున్న నాగార్జునరెడ్డి, నాయకులు

అట్లూరు : పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని వేమలూరు, వేమలూరు ఎస్సీకాలనీలలో బ్యాలెట్ నమూనాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుతో పాటు వరుస సంఖ్యను వివరిస్తూ తప్పనిసరిగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ మన్నెంమల్లికార్జునరెడ్డి, స్థానిక సర్పంచ్ ముడమాలగోవర్ధన్‌రెడ్డి, స్థానిక నాయకులు రామిరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే రావాలి

పోరుమామిళ్ల: పేదవాడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నా.. పేద పిల్లలకు ఇంగ్లిషు మీడియం విద్య అందాలన్నా.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని పీఆర్‌ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అక్కలరెడ్డిపల్లె పంచాయతీ వాసుదేవాపురం గ్రామంలో ప్రచార కార్యక్రమంలో నాగార్జునరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మాటలకు విలువ లేదన్నారు. చంద్రబాబు, పవన్ మాటలకు ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను గెలిపించుకోవాలని కోరారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు రవి, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఓబయ్య, నాయకులు కృష్ణారెడ్డి, యల్లారెడ్డి, డాక్టర్ మాబు, నాగరాజు, గంగరాజు, పెద్ద గురువారెడ్డి, గురుస్వామి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లలో వసతులు కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే

మైదుకూరు : నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను తనిఖీ చేసి, లోటుపాట్లను సరిదిద్దాలని ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సెక్టార్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ఇప్పటి నుంచి ఎన్నికల ముగింపు రోజు వరకు తీసుకోవాల్సిన అంశాల గురించి తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు, బల్లలు, నీటి వసతి తదితర వసతులు ఏర్పాటు చేయించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇంకేమైనా లోటుపాట్లు ఉంటే రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి, సిబ్బంది సరిదిద్దాలని సూచించారు. ఈ వీఎంలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాక్ పోలింగ్, ఏజెంట్స్ నియామకంపై చర్చించారు. సెక్టార్ ఆఫీసర్లకు వైర్‌లెస్ సెట్ పరికరాన్ని అందజేసి దానిని వాడే విధానాన్ని వివరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌ను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు.

91 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌లు దరఖాస్తు చేసుకుని ఆది, సోమవారాల్లో వినియోగించుకోలేకపోయిన వారిలో 91 మంది మంగళవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పీఓ, ఏపీఓ, ఓపీఓ, ఎంఒలతో పాటు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, బీఎల్‌ఓలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం కూడా మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

జోరుగా... హుషారుగా ఎన్నికల ప్రచారం



28వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతోంది. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వాడవాడలా ప్రచారం హోరెత్తిపోతోంది. మంగళవారం ఉదయం 28వ డివిజన్‌లోని బీకేఎం వీధి, పాత కూరగాయల మార్కెట్, 26వ డివిజన్‌లోని మాసాపేటలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల నుంచి రూ.10లక్షల వరకూ మేలు జరిగిందన్నారు. ఆ పథకాలు పొందిన లబ్ధిదారులే వైఎస్సార్‌సీపీకి స్టార్ క్యాంపెయినర్లని తెలిపారు. చంద్రబాబు ఇచ్చే బూటకపు హామీలు నమ్మి ఓటేస్తే భవిష్యత్ అంధకారమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ అరీపుల్లా బాషా, 26వ డివిజన్ ఇన్‌చార్జి త్యాగరాజు, పార్టీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుభాన్‌బాషా, బండి జకరయ్య, రమేష్‌రెడ్డి, భరత్ కుమార్, అజయ్ కిషోర్, గరుడాద్రి, పి. సంపత్ పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి వైఎస్ జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం కొనియాడారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పనిచేశారని తెలిపారు. మంగళవారం 42వ డివిజన్‌లో కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా సతీమణి ఫాతిమాతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియాలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ప్రొద్దుటూరు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోసా మనోహర్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద పరిస్థితులను కల్పించి బీజేపీ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నాయకులు చెబుతున్నారన్నారు. బీజేపీకి ఓటు వేస్తే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలు కూటమిగా ఏర్పడి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేస్తే బీజేపీకి వేసినట్లేనన్నారు. బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కులమతాలు, పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఇంత మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.

సంక్షేమ సారథి జగనన్నను ఆదరించండి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



దువ్వూరు : గోపులాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్నను మరో సారి ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా దువ్వూరు మండలంలోని గోపులాపురం, ఎర్రబల్లె, మురళీనగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అమలు చేశామని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25లక్షలు పెంచి పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని ప్రశంసించారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకాన్ని వారి ఇళ్ల వద్దకే వెళ్లి వలంటీర్లు అందించారన్నారు. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ కానాల ఓబుళ కొండారెడ్డి, స్థానిక నేతలు మూలె ఈశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, మిట్టా నరసింహారెడ్డి, కోటా మల్లికార్జున రెడ్డి, మిద్దె రసూల్ గౌస్, మహబూబ్ బాషా, బూసా నారాయణరెడ్డి, మార్తల సునీల్ కుమార్ రెడ్డి, గండ్లూరు ఖాసీం వల్లి, జహరుద్దీన్, నాగూర్ బాషా, దుర్గం శివనాగేంద్ర, వెంకటసుబ్బారెడ్డి, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మండలంలోని భీమునిపాడు, సంగటితిమ్మాయపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

బ్రహ్మంగారిమఠం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ సారథి అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కొనియాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. మండలంలోని మల్లేపల్లె పంచాయతీ చెంచయ్యగారిపల్లెలో మంగళవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సి.నాగేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, సీతారామిరెడ్డి, తులసీరామిరెడ్డి, కొండారెడ్డి, రామలింగారెడ్డి, నాగిరెడ్డి, నరసింహులు, రామయ్య పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని మల్లేపల్లె పంచాయతీలో లింగాలదిన్నెపల్లె, ఎస్టీ కాలనీ, మల్లేపల్లె, ఎస్సీకాలనీ, చెంచయ్యగారిపల్లె, ఎద్దులాయపల్లె, శ్రీరామనగర్‌లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు ఎస్ అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు సి నాగేశ్వర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఓటర్లను కోరారు. ఉపసర్పంచ్, సి.కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11 గ్రామ పంచాయతీలలో ముగిసిన ఎన్నికల ప్రచారం

మండలంలోని 11 గ్రామ పంచాయతీలు 52 గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ముగిసింది. పార్టీ మండల ఇన్‌చార్జి శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జీ)తో పాటు మండలస్థాయి నాయకులు నెలరోజులుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

సీఎం జగన్ పాలనలో అందరికీ సంక్షేమ పథకాలు

చాపాడు : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ నియోకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజుపాళెం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు తిరిగి అందరికి అందుతాయన్నారు. ఎంపీపీ లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతురాజు, నాయకులు సాకెత్ రెడ్డి, ఎంపీటీసీ శివ, భాస్కర్‌రెడ్డి, శేషారెడ్డి, జయరామిరెడ్డి, సీవీ సుబ్బారెడ్డి, కిశోర్ కుమార్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, గంగులయ్య, వెంకటసుబ్బారెడ్డి, బోలెరో బాషా, మహేశ్వర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

చిన్న గురువలూరులో ప్రభావతమ్మ ప్రచారం

మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సతీమణి ప్రభావతమ్మ స్వగ్రామమైన చిన్న గురువలూరులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చాపాడు : రాజుపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న శెట్టిపల్లె నాగిరెడ్డి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సతీమణి ప్రభావతమ్మ



బ్రహ్మంగారిమఠం: ప్రచారం చేస్తున్న ఎంపీపీ వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ రామగోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు